# సత్యవాక్యము

# THE WORD OF TRUTH



క్రైస్తవ మాసపత్రిక

JANUARY - 2009

సంవత్సర చందా రూ. 50/-

## ఎక్కువ లోబడే ఆజ్ఞ

లూకా 9:21లో మనుష్యులు ఎక్కువ లోబడే ఆజ్ఞ మనకు కన్పించును. అక్కడ పేతురు యేసేక్రీస్తని ఒప్పుకొనగా, "ఆయన ఇది ఎవరితోను చెప్పవద్దని వారికి ఖండితముగా ఆజ్ఞాపించెను". ఇక్కడ యేసు తానెవరో ఎవరితోను ఎందుకు చెప్పవద్దన్నారు? పేతురు చేసిన గొప్ప ఒప్పుకోలు అనంతనం యేసు ఎందు నిమిత్తము తన శిష్యులను అలాగు కోరారు? పేతురును, మిగతా శిష్యులును యేసు ఎవరో అప్పటికింకా పూర్తిగా ఎరుగనందున ఆయన అట్లు ఆజ్ఞపించారని కొందరునుకొంటారు. మత్తయి 16:22లో దీని తాలూకు కొంత రుజువున్నది. క్రీస్తు సిలువ మరణాన్ని అపార్థము చేసికొన్నందున పేతురు అక్కడ గద్దించబడతాడు. క్రీస్తు వారు అన్ని విషయాలను సమయానికి జరిపించువచ్చారు. అప్పటికి ఆయన సమయం ఇంకా పూర్తిగా రాలేదు.

సంఘములో నేడు ఆందోళన కరమైన నిశ్శబ్ధం వున్నది. అనేకులు ఆరాధన స్థలాన్నుంచి బయల్వెడలిన తరువాత క్రీస్తును గూర్చి అసలు నోరు విప్పరు. ఆరాధనలో వారు పొందిన అనుభూతి తమదైనందిన ఈ జీవితాలలో కన్పరచరు. యితరులతో దాన్ని పంచుకోరు. దేవుని గూర్చి క్రీస్తును గూర్చి తమ ఇరుగు పొరుగు వారితో గాని, బిడ్డలతో గాని, లేదా యితరులతో గాని ఎన్నడు సంభాషించరు. "ఎవనితోను చెప్పవద్దు" అన్న ఆజ్ఞకు మనుష్యులు ఈనాడు ఎందుకు లోబడుదురంటే దాని వలన వారు ఎవరితోను వాదించ నక్కర్లేదు. ప్రశ్నలకు జవాబీయయన్నక్కర్లేదు, ఎవరితోను వాదించ నక్కర్లేదు, విభేదించన్నక్కర్లేదు. అనేకులు క్రీస్తును బట్టి తమ స్నేహాన్ని భగ్నం చేసుకోవాలనుకొనరు.

అయితే ఈ యాజ్ఞ అపొస్తలులకు తాత్కాలమునకే ఇయ్యబడినదని మనం గమనించాలి. అది కొంత కాలము మట్టుకే. మనం ఇప్పుదు క్రీస్తును పంచుకోవాలి, ఆయన సువార్తను లోకమంతటా చాటించాలి. ఆదిమ సంఘము గొప్ప బోధకులు వలన మాత్రమే గాక సామాన్య సభ్యులు క్రీస్తును గూర్చి తమ పొరుగువారికి చెప్పుట వలన గొప్పగా అభివృద్ధి చెందెను. వారు మేము కన్న వాటిని విన్నవాటిని చెప్పక యుండలేమనిరి(అపొ.కా. 4:20). అలాగే మనము కూడా!

– బాబ్ ప్లంకెట్

# సత్యవాక్కు

# THE WORD OF TRUTH


P.O. Box - 80, Kakinada, A.P. 533 001
Ph : 0884 - 2363722

Editor :
**Joshua Gootam**


*Pleading for Restoration of First Century Christianity*


సంపుటి -౨౯ | జనవరి ౨౦౦౯ | సంచిక ౬


## అందరు పాపము చేసినవారే

( All have Sinned)

ఆదిమానవుడైన ఆదాము ద్వారా మానవులందరికి మరణము సంక్రమించినదని గతంలో తెలిసికొన్నాము. ఆది మానవుని పాపము వలన అతడు జీవవృక్షమునుండి వేరు చేయబడ్డాడు. శరీరాత్మలు మరణానికి గురి అయ్యాయి. అయితే ఆదాము హవ్వలను మోసగించిన సాతానుతో, దేవుడు "నీకును స్త్రీకిని, నీ సంతానమునకును ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను. అది నిన్ను తల మీద కొట్టును; నీవు దానిని మడిమె మీద కొట్టుదువని" చెప్పాడు(ఆది.కా. 3:15). ఈ లేఖన భాగంలో మానవుని యెడల దేవునికి గల సంకల్పములో అతనికి ప్రకటింపబడిన గొప్ప సువార్తమానం యిది. "ఏ భేదమును లేదు; అందరును పాపము చేసి దేవుడను గ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు" (రోమా 3:23). "ఏలయనగా పాపము వలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని

కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్య జీవము" అని బైబిలు బోధించుచున్నది (రోమా 6:23).

ఈ లోకంలో మానవుడు తనకొరకు దేవుడేర్పరచిన ప్రమాణము చొప్పున జీవించాలి. అతని జీవితాన్ని నడిపించుట కొరకు మానవునికి నైతిక చట్టములవసరము. తన స్వంత నైతిక సూత్రముల నేర్పరచుకొనుటకు మానవునికే అప్పగించుట తగదు. ఏలయనగా, "ఒకని మార్గము వాని దృష్టికి యదార్థముగా కనబడును. అయినను తుదకు అది మరణమునకు చేరును'' (సామె 16:25). చరిత్రయంతటిలోను మానవులు తమ నైతిక సూత్రములను తామే ఏర్పరచుకొనబోయారు. గాని క్రమేపి అవి దుర్నీతికి దారి తీసినవి. అందువలన మానవునికి దైవిక నైతిక చట్టము (Divine Moral Law) అవసరము.

మానవులు తమ స్వంత నైతిక చట్టముల నేర్పరచుకొన ప్రయత్నించునపుడు, తమ స్వకీయ దురాశలను నెరవేర్చుకొనుటకే వాటిని తయారు చేస్తారు. ఈ సంగతి ఒకసారి ఆలోచించండి. మానవులకు నైతిక విలువలే లేకపోతే వారికిష్టమొచ్చినట్లు ప్రవర్తిస్తారు గదా. మానవునికి స్వేచ్ఛ అధికమయ్యే కొలది సమాజము నైతికంగా పతనమవుతాది. వారు తమ హృదయ దురాశలననుసరించి, తమ శరీరములను పరస్పరము అవమాన పరచుకొంటారు, అపవిత్రులవుతారు తుచ్ఛమైన అభిలాషలకు గురి అవుతారు. వారి స్త్రీలు సయితము స్వాభావికమైన ధర్మమును విడిచి, స్వాభావిక విరుద్ధమైన ధర్మమును అనుసరిస్తారు. అటువలె పురుషులతో పురుషులు అవాచ్య మైనది చేయుచు, ఒకరి యెడల ఒకరు కామతప్తులై తమ తప్పిదమునకు తగిన ఫలము పొందుదురు. అపొ. పౌలు రోమా 1లో ఇట్లు చెప్పుచున్నాడు:

"మరియు వారు తమ మనస్సులో దేవునికి చోటియ్యనొల్లకపోయిరి. గనుక చేయరాని కార్యములుచేయుటకు దేవుడు భ్రష్ట మనస్సుకు వారినప్పగించెను. అట్టివారు సమస్తమైన దుర్నీతి చేతను, లోభము చేతను, ఈర్ష్యచేతను నిండుకొని, మత్సరము, నరహత్య, కలహము, కపటము, వైరమను వాటితో నిండినవారై కొండెగాండ్రును, అపవాదకులును, దేవద్వేషులును, హింసకులును, అహంకారులును, బింకములాడువారును, చెడ్డవాటిని

కల్పించువారును తల్లిదండ్రులకు, అవిధేయులును, అవివేకులును, మాటతప్పువారును, అనురాగ రహితులను, నిర్ధయులునైరి. ఇట్టికార్యములను అభ్యసించువారు మరణమునకు తగినవారు అను దేవుని న్యాయవిధిని బాగుగా ఎరిగియుండియు, వాటిని చేయుచున్నారు. ఇదిమాత్రవేం గాక వాటిని అభ్యసించువారితో సంతోషముగా సమ్మతించుచున్నారు" (రోమా 1:23-32).

మానవులు తమ స్వనీతి సూత్రముల చొప్పున జీవించవలసి వస్తే వారు పతన మవుతారని దేవుడెరుగును. అందువలన మానవుడు బద్ధుడై నడుచుకొను నట్లు ఆయన అతనికొక చట్టాన్ని యిచ్చారు. ఎప్పుడైతే మానవుడు ఈ చట్టాన్ని ఉల్లంఘించాడో అప్పుడతడు పాపము చేసిన వాడవుతాడు. అయితే మానవులందరు దేవుని చట్టాన్ని ఉల్లంఘించి పాపము చేసినవారే. పాపము ఆత్మీయ మరణాన్ని, అంటే దేవుని నుండి ఎడబాటును కల్పిస్తాది. ఒకని తిరుగుబాటు వలన మానవుడు దేవునినుండి వేరు చేయబడిన స్థితిలో యుంటే, ఏవిధము చేతనైనను తనకుగా తాను నిత్యనాశనము నుండి తప్పించుకొనలేడు. దేవుడతనికి సంకల్పించిన ప్రతిదానికి అతని పాపపు జీవితము భిన్నముగా యుంటాది. యిట్టి పరిస్థితిలో యున్న మానవుడు తనకుగా తాను ఖండింప బడిన వాడవుతాడు. అయితే మానవుని పాపమునకు దేవుని యొద్ద పరిష్కారము కలదు. యిది మానవునికి ఒక గొప్ప శుభవార్తయై యున్నది.

అయితే దేవుడు తన చట్టాన్ని మానవునికి బయలు పరచకుండా యుండలేదు. ఆయన నియమావళిని మానవునికి బయలు పరిచారు: "రహస్యములు మన దేవుడైన యెహోవాకు చెందును. అయితే మనము ఈ ధర్మశాస్త్రవాక్యము లన్నిటి ననుసరించి నడుచుకొనునట్లు బయలు పరచబడినవి యెల్లప్పుడు మనవియు, మన సంతతివారివి యునగునని" మోషే చెప్పాడు. "క్రీస్తు మర్మము దేవదర్శనము వలన నాకు తెలియపరచ బడినదను సంగతిని గూర్చి మునుపు సంక్షేపముగా వ్రాసితిని. మీరు దానిని చదివిన యెడల దానిని బట్టి ఆ క్రీస్తు మర్మమును గూర్చి నాకు కలిగిన జ్ఞానము గ్రహించు కొనగలరు" (ఎఫెసీ 3:3,4).

మనము చూచిన ఈ రెండు లేఖన భాగములను బట్టి దేవుడు తన సంకల్పాన్ని మానవునికి బయలుపరచాడు. ఆయన చట్టాన్ని అతనికి తెలియజేసాడు. ఎంపిక చేసుకొనే

వ్యక్తిగా దేవుడు మానవుని సృజించి, ఎంపిక చేసుకోడానికి అతనికేమీ లేకుండ చేయలేదు. ప్రతి మానవుడు ఆయన చట్టాలకు లోబడినప్పుడు మానవునికి మేలు కలుగును. అతని జీవితంలోను, సమాజంలోను కూడా మానవునికి మేలు కలుగును. అంతేకాదు మరణ పర్యంతము దేవుని ఆజ్ఞలకు లోబడి జీవిస్తుయున్న యెడల నిత్య సంతోషాన్ని మానవుడు పరలోకంలో పొందగలడు.

మానవుడు పాపము నుండి విడుదల పొందే మార్గాన్ని దేవుడు క్రీస్తు ద్వారా బయలుపరచారు. మానవుడు యేసు ప్రభువు నందు విశ్వాసముంచి, పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మం పొందాలి, యిది ఆయన బయలు పరచిన మార్గం. ప్రతి మానవుడు పాపియే, గాని క్రీస్తు కృపవలన ప్రతివాడు దానినుండి విడుదల పొందగలడు. ఈ తలంపులను వచ్చే పాఠంలో మరికొంత ధ్యానించుదాం.

## పరలోకంలో ధనము కూర్చుకొనుట

( Laying up Treasures in Heaven)

'భూమీ మీద మీకొరకు ధనమును కూర్చు కొన వద్దు; ఇక్కడ చిమ్మెటయు తుప్పును తినివేయును, దొంగలు కన్నము వేసి దొంగిలెదరు. పరలోమందు మీకొరకు ధనమును కూర్చుకొనుడి. అచ్చట చిమ్మెటయైనను తుప్పైనను దాని తినివేయదు. దొంగలు కన్నము వేసి దొంగిలరు, నీ ధనమెక్కడ ఉండోనో అక్కడ నే నీహృదయము ఉండును" (మత్తయి 6:19-20).

క్రొత్త నింబంధనలో ప్రతి ఐదువచనాల్లో ఒకటి ధనాన్ని గూర్చి బోధించుచున్నది. మన ప్రభువు తరుచు దానిని గూర్చి బోధించారు. ఆయన చెప్పిన ఉపమానాల్లో సగం ధనాన్ని గూర్చియే ఉన్నాయి, ధనాన్ని సరిగ వినియోగించకపోయిన పుడెల్లా యేసు తన శిష్యులను గద్దించారు.

"అట్లయితే నీవు నా సొమ్ము సాహుకారుల యొద్ద ఉంచవలసి యుండెను ; నేను వచ్చి వడ్డితోకూడ నా సొమ్ము తీసికొనియుందును'' (మత్తయి 25 :27). ఈమనుష్యుడు తన సొమ్మును సరిగ వినియోగించనందున యేసు అతని గద్దించారు. మనం డబ్బు ఎట్లు సంపాదించమో, యేమి చేసామో ఈ మనుష్యుని వలె దేవునికి లెక్క

అప్పగించాలి.

లూకా 19:23 " నీవెందుకు నీ సొమ్ము సాహుకారుల యొద్దనుంచలేదు? అట్లు చేసి యుండిన యెడల నేను వచ్చి వడ్డీతో దానిని తీసికొనియుందునే". ఈ మనుష్యుడు తన యజమాని వ్యాపారంలోఆసక్తి కనుబరచలేనందున యేసు అతని ఖండించారు. తాము జ్ఞాన యుక్తముగా పెట్టుబడి పెట్ట లేనందున ఎంతమంది తీర్పునాడు నశిస్తారు?

**భూసంబంధ ధనము :**

ఈ లోకంలో ధనం కూర్చుకొనుట కొరకు కోట్లకొలది ప్రజలు దిన దినము కష్టపడతారు. వారిలో అనేకులు కొద్ది రోజులలోనే దానిని పోగొట్టు కొంటారు. అనేకులు స్టాక్ మార్కెట్‌లో ధనాన్ని పెట్టుబడి పెడ్తారు. ఒక్క రోజులోనే దానిని పోగొట్టు కొంటారు. ఒకడు క్రైస్తవ్య విధానంలో పెట్టుబడిపెడితే తప్పులేదు. అయితే ఒకడు తన పెట్టుబడిలో ప్రతిపైసాలోను లాభం సంపాదిస్తే, దానినంతటిని భూమి మీద విడిచిపెట్ట వలసినదే.

**పరలోక ధనము :**

పరలోకమందు మీకొరకు ధనము కూర్చుకొనుడి యని యేసు చెప్పారు. అయితే దానిని మనం ఎట్లు మనతో పరలోకం తీసుకొని వెళ్లగలమో తెలిసికోవాలి. ఒకడు తాను సంపాదించిన దంతటినీ మరణించిన తరువాత తనతో పరలోకం తీసికొని వెళ్తానని వీలునామా వ్రాసేయ గలిగితే క్షేమమే, గాని దానిని నీతో తీసికొనివెళ్ల లేవు గాని నీకంటే ముందుగా పంపించాలి.

తీర్పు దినాన్న దేవుడతని చూచి "యిదిగో నీధనము" అని చెబితే చాల సంతోషము. అనేక సంవత్సరముల మట్టుకు పరలోకంలో ధనమును కూర్చుకొనిన దేవునికి నమ్మకమైన వారిని గూర్చి ఆలోచించుము. ప్రతి ఆదివారము నాడు మనం త్యాగ పూరితంగా యిచ్చిన కానుకలు జ్ఞానయుక్తమైన పెట్టుబడియే. దానిని మనలనుండి ఎవడు దొంగిలించ లేడు, హింస దానిని నాశనం చేయలేదు. మోసగాళ్లు దానిని తస్కరించ లేరు. యుద్ధము, కరువు, వరదలు, వ్యాధి చివరకు మరణం కూడ దానిని మనల నుండి తీసికొనలేదు.

సువార్త ప్రకటన కొరకు నీవిచ్చు ప్రతిరూపాయి అనాధల కొరకిచ్చు ప్రతిరూపాయి, క్రైస్తవ విద్య కొరకు యిచ్చు ప్రతి రూపాయి పరలోక పెట్టుబడియే, దానిని ఎవడు దొంగిలించలేడు. సహోదరులు దేవుని

పనిలో పెట్టుబడిపెడితే అలనాడెప్పుడో మోషే చెప్పినట్లు మనమును చెప్పగలము. " మోషే - పరిశుద్ధ స్థలమునకు ఏ పురుషుడైనను ఏస్త్రీ యైనను ఇక మీదట ఏ అర్పణనైనను తేవద్దని ఆజ్ఞాపించెను గనుక పాళెమందంతటను ఆ మాటచాటించిరి; ఆపని అంతయు చేయునట్లు దాని కొరకు వారు తెచ్చిన సామగ్రి చాలినది. అది అత్యధికమైనది" (నిర్గమ 36:6). మనం యిచ్చే కానుకలు పరలోక సంబంధ పెట్టు బడియని తలంచియిస్తే, వాటి మొత్తము రెట్టింపవగును.

**మనధనమును గూర్చి ప్రభువు హెచ్చరిక :**

1. చిమ్మెట తినివేయు సంగతులను విసర్జించాలని ఆయన హెచ్చరిక చేసారు. తూర్పు దేశాల్లో ఒక మనుష్యుని ధనంలో అతడు ధరించే విలువైన వస్త్రములు ఒక భాగం. ఎలీషా యొక్క సేవకుడైన గెహజీ నయమాను దగ్గర రెండు మణుగుల వెండియు, రెండు దుస్తుల బట్టలు అక్రమముగా తీసికొన్నాడు (2 రాజులు 5:22). ఒక షీనారు వస్త్రమును బట్టి ఆకాను పాపములో పడ్డాడు (యెహోషువ 7:21). సులభముగా నాశనం జెందే వస్తువులపై అంత ఆసక్తి కలిగియుండుట వారికి, మనకు కూడ మంచిది కాదు.

2. తుప్పు తినివేయు వాటిని గూర్చి యేసు హెచ్చరించారు. మనుష్యులు తమ ధాన్యా దులను కొట్లలో కూర్చుకొనేవారు. అయితే ఆకొట్లలో చెదపురుగులు ప్రవేశించి వాటిని తినివేస్తాయి. ఎలుకలు, పంది కొక్కులు ఆ కొట్లలో దాడిచేసి వాటిని హరింపజేసేవి. కొట్లలో దాచుకొన్నంత మాత్రమున దాచబడిన వాటి భద్రతకు గ్యారంటీ యేమీ లేదు.

3. దొంగలు కన్నమువేసి దొంగిలించే ధనాన్ని గూర్చి ఆసక్తి కలిగి యుండరాదని యేసు హెచ్చరించారు. పాలస్తీనాలో చాల యిండ్లు మట్టిగోడలతో నిర్మించబడేవి, దొంగలు నిజంగా ఆ గోడలకు కన్నము వేసి దొంగిలించేవారు. తన బంగారమును ఇటువంటి యింటిలో దాచుకొని వెళ్లిన మనుష్యుడు తిరిగి వచ్చే సరికి దొంగలు కన్నం వేసి అతని ఆస్థిని, ధనాన్ని దొంగలు దోచు కొనిపోయారని తెలిసికొనేవాడు. మనుష్యుని ధనం పలువిధాలుగా దొంగిలింపబడునని మనం గమనించాలి.

**క్షేమకరమైన పెట్టుబడి :**

నీధనం క్షేమంగా యుండాలంటే, దానిని పరలోకంలో దాచుకొనుము. "పేతురు - ఇదిగో మేము సమస్తమును విడిచి పెట్టి నిన్ను వెంబడించితిమి గనుక మాకేమి దొరుకును అని ఆయన నడుగగా

యేసు వారితో ఇట్లనెను - ప్రపంచ పునర్జననమందు మనుష్యకుమారుడు తన మహిమగల సింహాసనము మీద ఆసీనుడై యుండునపుడు నన్ను వెంబడించిన మీరును పన్రెండు సింహాసనముల మీద ఆసీనులై ఇశ్రాయేలు పండ్రెండు గోత్రములవారికి తీర్పుతీర్చుదురు. నా నామము నిమిత్తము అన్న దమ్ములనైనను అక్కచెల్లెండ్రనైనను తండ్రినైనను తల్లినైనను పిల్లలనైనను భూముల నైనను ఇండ్లనైనను విడిచిపెట్టిన ప్రతివాడును నూరు రెట్లు పొందును ; ఇదియు గాక నిత్యజీవమును స్వతంత్రించు కొనును" (మత్త 19:27-29). పరలోకంలో మనం ధనాన్ని దాచుకొంటే అదివాడబారదు క్షయమైపోదు. "మన ప్రభువగు యేసుక్రీస్తు తండ్రియైన దేవుడు స్తుతింపబడును గాక . మృతుల లోనుండి యేసు క్రీస్తు తిరిగిలేచుట వలన జీవముతో కూడిన నిరీక్షణ మనకు కలుగునట్లు అనగా అక్షయమైనదియు, వాడబారనిదియు, నిర్మలమైనదియునైన స్వాస్థ్యము మనకు కలుగునట్లు ఆయన తన విశేషకనికరము చొప్పున మనలను మరల జన్మింప జేసెను" (1 పేతురు 1:4).

**ఆస్తియొక్క ప్రభావము**

ధనం యొక్క శక్తి ఎంత గొప్పదంటే అది మానవుని హృదయాన్ని కంట్రోలు చేయును. ఈ సంగతి యేసుకు బాగా తెలియును. అందుకే ఆయన "నీధన మెక్కడ యుండునో నీ హృదయము కూడ అక్కడ యుండునని'' చెప్పారు. హృదయాన్ని వెంబడించేది ధనం కాదు గాని హృదయమే ధనాన్ని వెంబడించునని గమనించుము.

సహోదరులు ధనాన్ని దాచిపెట్టి, భూసంబంధ పెట్టుబడులకు వెచ్చించి, సంఘ పనులకు సపోర్టు ఇయ్యకపోతే, అట్టివారి హృదయం పరలోకం వైపు లేదని చెప్పవచ్చును. పరలోకానికి వెళ్లాలను కొనేవాడు ముందుగా తన ధనాన్ని అక్కడ దాచుకోవాలి. నీవు పరలోకంలో ధనాన్ని కూర్చుకొను చున్నావా ? చివరి వరకు కనిపెట్టవద్దు. నేడే ప్రారంభించు, ఈతరములోనే లోక మంతటికీ సువార్త చాటే ధనం మనయొద్ద ఉన్నది, క్రొత్త నిబంధన చెప్పుచున్నట్లు కానుకలనిచ్చుటకు ప్రోత్సహించుము.

V.P బ్లేక్

# ఇదిగో సమస్తమును నూతనమైనవి

( All Things New )

**పరిచయం :**

ప్రకటన 21 వ అధ్యాయములో నూతన యెరూషలేము యొక్కఆశ్చర్యకరమైన వర్ణన ఇయ్యబడినది. 20వ అధ్యాయములో తీర్పుసందర్భములో భూమ్యాకాశములకు నిలువ చోటు కనబడక ఆయన సముఖమునుండి పారిపోయెనని గమనించాము.

2 పేతురు 3:10 -13 లో పేతురు యిచ్చిన వర్ణనకు అది సరిగ్గా సరిపోవు చున్నది.

మార్కు 13:31 లో యేసు భూమ్యాకాశములు గతించిపోవునని చెప్పెను. ఇప్పుడు యోహాను ఇట్లు చెప్పుచున్నాడు "అంతట నేను క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని చూచితిని. మొదటి ఆకాశమును, మొదటి భూమియు గతించిపోయెను. సముద్రమును ఇకలేదు" (21:1).

**క్రొత్త ఆకాశము, క్రొత్త భూమి : (21:1)**

ఇక్కడ క్రొత్త అనుమాటకు 'Kainos'అను గ్రీకు పదమువాడబడినది. అంటే వాటిగుణగణాలలో అవి క్రొత్త, అనియర్థము. క్రొత్త ఆకాశము; క్రొత్తభూమిని గూర్చి యెషయా 65:17; 66:22, 2 పేతురు 3:10 లో చదువగలము. భౌతిక లోకము నశించునని ఆ వచనములు చెప్పుచున్నవి. అది జరిగినప్పుడు పరిస్థితులు, వాతారవరణం మారును. మహిమగల సంఘమును ఈ వచనములు వర్ణించుచున్నవి. యోహాను 14:1-3లో యేసు మన కొరకుస్థలము సిద్ధపరచ వెళ్లు చున్నానని చెప్పెను. ఆయన మరల వచ్చి ఈ భూలోకమును బాగు చేయరు. ప్రక. 20:11; 21:15 చూడుము.

"సముద్రమును ఇకలేదు". దీనియర్థమేమిటి? భూమి పై సముద్రము ఒక భాగమై యున్నది. భూమ్యాకాశములతో పాటు బహుశ సముద్రము కూడ ఇక వుండదు.

ప్రవచనాత్మక భాషలో సముద్రము దుష్ట జనములకు గురుతు (ప్రక. 17:15 యెషయా 57 :20 -21).

మన మెరిగిన భూమ్యాకాశములు, సముద్రము నాశనం గావింపబడుట యే

గాక, అపవాది అధీనములో యున్న దుష్టజనములు కూడ ఇక వుండరు.

**నూతన యెరూషలేము (21:2)**

"మరియు నేను నూతన మైన యెరూషలేము అనుపరిశుద్ధపట్టణము తన భర్త కొరకు అలంకరింపబడిన పెండ్లి కుమార్తెవలె సిద్ధపడి పరలోకమందున్న దేవుని యొద్ద నుండి దిగివచ్చుట చూచితిని".

నూతన యెరూషలేము, పరిశుద్ధపట్టణము! పాతనిబంధన కాలములో అబ్రాహాము దేవుడు దేనికి శిల్పియు నిర్మాణికుడైన యున్నాడో ఆ పట్టణము కొరకు ఎదురు చూచాడు (హెబ్రీ 11:10).

అయితే హెబ్రీ 12:22-23 లో ఇప్పుడైతే మనము "సీయోనను కొండకును, జీవముగల దేవుని పట్టణమునకు, అనగా పరలోకపు యెరూషలేమునకు, వేవేల కొలది దేవదూతల యొద్దకు, పరలోకమందు వ్రాయబడి యున్న జ్యేష్ఠుల సంఘమునకు వచ్చియున్నామని పరిశుద్ధాత్ముడు చెప్పుచున్నాడు. " నిలువరమైన పట్టణము మనకిక్కడ లేదు గాని ఉండబోవు చున్నదాని కొరకు ఎదురు చూచుచున్నాము" (హెబ్రీ 13:14). ఈ నూతన యెరూషలేము పరిశుద్ధ పట్టణమని పిలువబడినది. ఈ యెరూషలేము భూమి పై నున్నది కాదుగాని యిది "పై నున్న యెరూషలేము" (గలతీ 4:26).

అదితన భర్త కొరకు అలంకరింపబడిన పెండ్లికుమార్తె వలెయున్నది.

సంఘము క్రీస్తుయొక్క వధువుగా వర్ణించబడినది, ఆమె ప్రకాశములును నిర్మలమైన వస్త్రములు ధరించుకొన్నది; అవి పరిశుద్ధుల నీతి క్రియలే (ప్రక19:79).

జీవజలమును ఉచితముగా పుచ్చుకొనవలెనని పెండ్లి కుమార్తె అందరిని ఆహ్వానించుచున్నది (ప్రకట22:17).

**నూతన సహవాసము (21:3-7) :**

"ఇదిగో దేవుని నివాసము మనుష్యులతో కూడ ఉన్నది, ఆయన వారితో కాపురముండును".

సీనాయి అరణ్యములో దేవుని ప్రత్యక్ష గుడారము మోషేద్వారా ఏర్పాటు చేయబడెను. ఆ గుడారములో దేవుని ప్రత్యక్షత వలన ఇశ్రాయేలీయుల మధ్య దేవుడు నివసించెను. ఇప్పుడు వాక్యమైన దేవుడు శరీరధారియై కృపా సత్యసంపూర్ణుడుగా మన మధ్య నివసించెనని యోహాను చెప్పాడు (యోహాను 1:14 ). ఆయన (క్రీస్తు )

ఇమ్మానుయేలు. ఇమ్మాను యేలనగా దేవుడు మనకు తోడని యర్ధము (మత్తయి 1:23).

దేవుడు, తన ప్రజలు నూతన సంబంధమును ఇప్పుడు కలిగియున్నారు. భౌతిక ఇశ్రాయేలీయుల సంబంధము కంటె అది సన్నిహితమైన సంబంధము.

ఈనూతన సంబంధము వలన :

సముద్రము గతించిపోయెను (21:1)

క్రైస్తవులు ఇక మీదట ఎన్నటికిని వెలుపలికిపోరు (3:12)

వారికి ఇక మీదట ఆకలియైనను, దాహమైనను ఉండదు (7:16)

కన్నీళ్లుండవు (2:14)

మరణము ఇక వుండదు (1కొరింథీ 15:26)

దుఃఖమైనను, ఏడ్పైనను, వేదనయైనను ఇక ఉండదు.

ఏలయునగా మొదటి సంగతులు గతించిపోయెను. ఇప్పుడు మన మెరిగిన జీవితం ఇకవుండదు.

సమస్తమును నూతనముగా చేసినవాడు దేవుడే (21:5).

దేవుడు తన ప్రజల కొరకు నూతన గృహమును నిర్మించియున్నాడు.

దాని కొరకు వారిని ఇప్పుడు భూమి మీద సిద్ధపరచుచున్నాడు.

**అల్ఫా, ఓమెగ : (21:6)**

"మరియు ఆయన నాతో ఇట్లనెను - సమాప్తమైనవి ; నేనే అల్ఫాయు, ఓమెగయు, అనగా ఆదియు అంతమునై యున్నావాడను". గ్రీకు భాషలో మొదటి అక్షరము అల్ఫా, చివరి అక్షరము ఓమెగ, ఆది అంతము అని వాటియర్ధము.

దేవుడు అన్ని సంగతులకు ఆదియైయున్నాడు, ఏలయనగా సమస్తాన్నీ ఆయనే సృజించారు (ఆది1:1; యోహాను1:1-3,14). దేవుడే సమస్తానికి అంతము కూడ. దేవుని నుండి కలిగిన వన్నీ ఆయన యొద్దకే మరల పోవును.

"దప్పిగొనువానికి జీవజలముల బుగ్గలోని జలమును నేను ఉచితముగా అనుగ్రహింతును".

దేవుడు మన ప్రతిఅవుసరము తీర్చును. ప్రకటన 7:14-17 లోను, 22:17లోను జీవజలములు వాగ్దానము చేయబడెను.

యెషయా 12:3 లో ప్రజలు ఆనందపడి రక్షణాధారమైన బావులనుండి నీళ్లు చేదు కొనాలని హెచ్చరింపబడిరి. పాతనిబంధనలో నీరు రక్షణకు సూచనగా వాడబడినది. క్రొత్తనింబంధనలో నీరు పరిశుద్ధాత్మకు గురుతుగా చెప్పబడెను (యోహాను 7:38-39).

ఇక్కడ జీవజలములు నిత్యజీవముప

గురుతుగాయున్నవి.

**జయించువాడు : (21:7)**

"జయించువాడు వీటిని స్వతంత్రించుకొనును ; నేనతనికి దేవుడనై యుందును, అతడునాకు కుమారుడై యుండును"

జయించువానికి చేయబడిన వాగ్దానములు ప్రకటన గ్రంధములో మనకు తరుచు కనబడును.

జయించువాడు పరదైసులో యున్న జీవవృక్షఫలము భుజించును. జయించువాడు తెల్లని వస్త్రములు ధరించుకొనును; (ప్రక. 2:7). "జీవ గ్రంధములో నుండి అతని పేరెంతమాత్రమును తుడుపు పెట్టక, నా తండ్రి యెదుటను ఆయన దూతల యెదుటను అతని పేరు ఒప్పుకొందును" (3:5).

"జయించు వానిని నాదేవుని ఆలయములో ఒకస్తంభముగా చేసెదను" (3:12).

"జయించు వానిని నాతో కూడ నాసింహాసనము నందు కూర్చుండ నిచ్చెదను" (3:21).

జయించువానికి జనముల మీద అధికారమీయబడును (2:26-27). జయించువాడు వీటిని (సమస్తాన్ని) స్వతంత్రించుకొనును (21:7). మన స్వాస్థ్యము అక్షయమైనది, వాడబారనిది (1పేతురు 1:4). "మనము దేవుని పిల్లలమని ఆత్మతానే మన ఆత్మతో కూడ సాక్ష్యమిచ్చుచున్నాడు. మనము పిల్లలమైతే వారసులము, అనగా దేవుని వారసులము; క్రీస్తుతో కూడ మహిమ పొందుటకు ఆయనతో శ్రమ పడిన యెడల క్రీస్తుతోడి వారసులము" (రోమా 8:17-18).

"నేనతనికి దేవుడనై యుందును, అతడునాకు కుమారుడై యుండును" (21:7).

ఎంత ఆశ్చర్యకరమైన మాటయో !

మనమాయన కుమారులము ఎట్లు కాగలమో గలతీ 3,4 అధ్యాయాల్లో సవిస్తరముగా తెలియజేయబడినది. "మనము దేవుని పిల్లలమని పిలువబడునట్లు తండ్రి మనకెట్టి ప్రేమనను గ్రహించెనో చూడుడి, మనము దేవుని పిల్లలమే. ఈ హేతువు చేత లోకము మనలను ఎరుగదు, ఏలయనగా అది ఆయనను ఎరుగులేదు " (1 యోహాను 3:1).

**ముగింపు :**

క్రొత్తజన్మ ద్వారా సమస్తము నూతనముగా చేయబడును (యోహా 3:35). ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతనసృష్టి ; పాతవి గతించెను, ఇదిగో సమస్తమును క్రొత్తవాయెను (2

కొరి 5:17). మనము క్రీస్తులోనికి బాప్తిస్మము పొందినప్పుడు క్రీస్తులో ప్రవేశిస్తాము. బాప్తిస్మము నుండి నూతన జీవిగా తిరిగి లేపబడ్డాము (రోమా 6:4). అందులకై దేవునికి స్తోత్రము!!

బైబిలు సర్వే

# యేసు క్రీస్తు - పాపానికి దేవునియొక్క నివారణ

మానవుడు పవిత్రమైన జీవితాన్ని జీవించగలిగినట్లైతే దేవుని సముఖమునుండి ఎన్నడునూ వేరుచేయబడడు. కాని క్రిందటిపాఠములో మనం పాపమును గూర్చి నేర్చుకొన్నట్లు అది (పాపము) ఆత్మీయ మరణమనే గొప్ప ఎడబాటు మానవునకు వాని సృష్టికర్తకు మధ్య కలిగించినది. ఈ పాఠములో యేసు క్రీస్తు ద్వారా పాపనివృత్తి దేవుడు ఎలా ఏర్పాటు చేశాడో పరిశీలిద్దాం.

**పాపపరిహారము యొక్క ఆవశ్యకత :**

మానవుడు తనంత తాను తన పాపములు రూపుమాపుకొనుట అసాధ్యము. ఎన్ని సత్కార్యములు (మంచిపనులు) చేసినా దేవుని ఆజ్ఞలను వ్యతిరేకించుటవలన కల్గు దుష్ఫలితములను తుడిచిపెట్టలేవు. ఎందుకంటే పాపఫల మేమన దేవునుండి ఎడబాటు. పాపమునకు ప్రాయశ్చిత్తము జరుగువరకూ దేవుడు మన మనవులను ఆలకించడు. యెషయా ఈలాగు చెప్పుచున్నాడు : "మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగుపరచెను, గనుక ఆయన ఆలకింపకున్నాడు" (యెషయా 59 : 2).

మానవుడు ఎంత పాపం చేసినప్పటికి దేవుడు మాత్రం మానవుని ప్రేమించి పాపములు క్షమించబడే మార్గమును సిద్ధపరిచాడు. మానవుడు తనంత తాను తన పాపములను పరిహారము చేసుకొనలేడు. కాబట్టి దేవుడే పాపపరిహారము ఏర్పాటు చేసెను. ఈ విధమైన రక్షణ దేవుని ఉచితమైన కృపవలననే జరుగవలయును కానీ మానవుని ఘనతనుబట్టి కాదు. కనుక ఎఫెసి 2:8-9 వచనములో ఈలాగు వ్రాయబడినది : "మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు. ఇది మీ వలన కలిగినదికాదు దేవుని వరమే; అది క్రియలవలన కలిగినదికాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు". అప్పు చెల్లించలేకపోయిన ఒకడు కోర్టునకు యీడ్వబడినాడు. (చాలాకాలం క్రితం ఇది

జరిగింది) అంతట జడ్జిగారు శిక్ష విధించు సమయాన అతని స్నేహితుడు ఒకడు వచ్చి అప్పంతయు కోర్టులో కట్టివేసెను. ఆ ఋుణస్థుడు జైలునుండి విడుదలచేయబడ్డాడు. అతడు తనంత తాను అప్పుచెల్లించలేదు కానీ యింకొకడు తన నిమిత్తము డబ్బు చెల్లించినందువల్ల విడుదల చేయబడ్డాడు. ఆవిధముగానే దేవుడు మన అపరాధ మూల్యము చెల్లించుటకు ఏర్పాటు చేసెను. దేవుడు యీవిధమైన కార్యము చేయుటకుకారణ మేమన మనంత మనము మన అపరాధ మూల్యము చెల్లించలేము. దేవుని చిత్త మేమటంటే రక్తము చిందించుట ద్వారానే పాపపరిహారము జరుగును. హెబ్రీ 9:22 నందు యీలాగు వ్రాయబడినది : "రక్తము చిందించకుండా పాపక్షమాపణ జరుగదు". పాపములు క్షమించబడుటకు రక్తమే చిందించబడాలని దేవుడు ఎందుకు కోరుచున్నాడు? కారణం మనకు చెప్పబడలేదు.

**పాతనింబంధనలో - పాపపరిహారము :**

ఇశ్రాయేలు సంతానమునకు దేవుడు మోషే ద్వారా వాని నందరినీ పరిపాలించుటకు ఒక ధర్మశాస్త్రమును అనుగ్రహించాడు. ఇది క్రీస్తు వచ్చేవరకూఅమలులో వుండెను. ఇందులో ప్రజలందరి పాపముల నిమిత్తము సంవత్సరమునకు ఒక్కసారి జంతువులను బలియర్పించాలి. దీనిలో జంతువుల రక్తము చిందించబడాలి. ఈ బలులను అర్పించేటప్పుడు శ్రేష్టమైన జంతువులనే అర్పించేవారు. దెబ్బతిన్నవి, జబ్బువి నిరాకరించబడేవి. ఇన్ని జాగ్రత్తలు తీసుకొని బలులను అర్పించినప్పటికీ, ఇవి సంపూర్ణ సిద్ధి కల్పించలేకపోయినవి. అంతేకాక మానవుల పాపములను తీసివేయలేవు. ఇంకొక విధంగా చెప్పాలంటే బలుల అర్పణవల్ల వడ్డీ మాత్రమే చెల్లించినట్లే. అసలు అప్పు క్రీస్తు సిలువ మీద బలియైపోయి మన పాపములు సంపూర్ణముగా తీసివేసెను. ఇదే హెబ్రీ 10:1,3,4 లో ఈలాగు వ్రాయబడినది: "ధర్మశాస్త్రము రాబోవు మేలుల ఛాయయే గాని ఆ వస్తువులు నిజస్వరూపము గలది కాదు గనుక ఆ యాజకులు ఏటేటా యెడ తెగకుండా అర్పించు ఒక్కటే విధమైన బలులు వాటిని ఎన్నడూ సంపూర్ణ సిద్ధి కలుగజేయనేరవు. ఆలాగు చేయగలిగినయడల సేవించువా రొక్కసారే శుద్ధపరచబడిన తరువాత వారి మనస్సాక్షికి పాపజ్ఞప్తి ఇకను వుండదు గనుక వాటిని అర్పించుట మానుదురుగదా. అయితే ఆ బలులను అర్పించుటచేత ఏటేటా పాపములు జ్ఞాపకమునకు వచ్చుచున్నవి. ఏలయనగా

ఎడ్ల యొక్కయు మేకల యొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యము".

క్రీస్తు – పరిపూర్ణమైన పాపపరిహారార్థ బలి :

జంతుబలుల వల్ల పాపములు తీసివేయబడవు. కనుక దేవుని కుమారుడైన యేసుక్రీస్తే పాపములను తీసివేయుటకు అర్పించదగిన ఒకే ఒక్క సరియైన బలి కనుక మానవుల పాపపరిహారార్థము దేవుడు ఆయనను సిలువ మ్రానుమీద తన రక్తము కార్చి చనిపోవుటకు పంపించెను. ఈ భావాన్ని బైబిలు యంతటిలోనూ "బంగారువాక్య" మనబడే వచనములో అతి రమ్యముగా చిత్రీకరించబడింది అదేదనగా: "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతివాడు నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను''(యోహాను 3:16). యేసు 33 సం॥లు ఈ లోకములో జీవించెను. ఆయన జీవించియున్న కాలములో అన్నివిధాలా శోధించబడ్డాడు. "ఆయనసమస్త విషయములలోను మనవలెనే శోధింపబడినను, ఆయన పాపములేనివానిగా వుండెను" (హెబ్రీ 4:15). ఆయన పాపము చేయలేదు . ఆయన నోటను ఏకపటమును కనబడలేదు (1పేతురు 2:22). అయన పాపము లేనివాడు కాబట్టి మానవుల పాపములను తీసివేయుటకు ఆయనే సరియైన బలిపశువు. ఆయన యూదులచేత బంధించబడి, పిలాతుచేత తీర్పు తీర్చబడి, రోమా సైనికులచేత సిలువ వేయబడి రక్తము కార్చెను. ఆయన అందరి పాపపరిహారార్థమై తన ప్రాణమును బలిగా అర్పించెను. ఇది ఆయనకు ముందున్నవారి పాపపరిహారార్థమును ఆయన తరువాత పుట్టిన వారి పాపపరిహారాధమైన బలి.

క్రీస్తు మనకోసము చనిపోయెను అనునది చాలాచోట్ల వ్రాయబడినది. నీతిమంతుని కొరకు సహితము ఒకడు చనిపోవుట అరుదు మంచివానికొరకు ఎవడైననూ ఒకవేళ చనిపోవ తెగించవచ్చును. అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు. ఎట్లనగా మన మింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను. కాబట్టి ఆయన రక్తమువలన ఇప్పుడు నీతిమంతులముగా తీర్చబడి మరింత నిశ్చయముగా ఆయన ద్వారా వుగ్రతనుండి రక్షింపబడుదుము (రోమా 5:7-9). ఇంకా 1 యోహాను

1:7లో అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము మనలను ప్రతి పాపమునుండి పవిత్రులనుగా చేయును. ఇంకా ఎఫెసి 1:7లో, "దేవుని కృపా మహదైశ్వర్యమునుబట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తమువలన మనకు విమోచనము అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది". "విమోచన" యనెడి అద్భుతమైన సందేశము బైబిలే కేంద్రముగా చేసుకొన్న వచనాలు యివి.

యేసు మనపాపముల నిమిత్తము చనిపోయారు. కాబట్టి అందరూ రక్షింపబడతారని భావమా? అలాగు ఎన్నటికీ జరుగదు, జడ్జిగారి ముందుంచబడిన నేరస్తుడు అపరాధ రుసుము చెల్లించకపోయిన యెడల విడుదల చేయబడదు. క్రీస్తు ద్వారా దేవుని యొద్దకు వచ్చువారికి క్షమాపణ ఆయన మరణము ద్వారా ఏర్పాటుచేయబడినది. కానీ ఎవరూ బలవంతముగా రక్షణ పొందాలని మాత్రం తొందరచేయబడదు. మరియూ ఆయన సంపూర్ణ సిద్ధిపొందినవాడై తనకు విధేయులైనవారి కందరికిని నిత్య రక్షణకు కారకుడాయెను. (హెబ్రీ 5:9). క్రీస్తునకు విధేయత చూపనివానిని ఆయన రక్షింపనేరడు.

ఈ రక్షణ మనం ఏవిధంగా అంగీకరించగలం ?

ఆయనకు విధేయత చూపుటకు అంగీకరించాలి. దీని కోసం మనం ప్రత్యేకంగా కొంత చేయవలసివుంది. మనకు తెలుసు క్రీస్తు యేసునందు ఏ శిక్షావిధి లేదు కాబట్టి ఆయనలోకి ప్రవేశించుట తెలుసుకోవాలి. కనుక ఆయన శిలువమీద మనకోసం చేసిన బలియాగ ఫలితాన్ని ఎలా పొందాలో లేక అంగీకరించాలో అదియూ నేర్చుకొనగలం. కాబట్టి రోమా 6:3 నందు ఈలాగు చెప్పబడింది : "క్రీస్తు యేసులోనికి బాప్తీస్మము పొందిన మన మందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీ రెరుగరా?". అలాగే "క్రీస్తులోనికి బాప్తీస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు". (గలతీ 3:27). బాప్తిస్మము ద్వారా మనము క్రీస్తులోనికి ప్రవేశించగలము. క్రీస్తునందు ఏ శిక్షావిధి యుండదు. అంతే కాక పాపక్షమాపణ కలదు. ఆయన మరణములోనికి బాప్తీస్మము పొందియున్నాము. కాబట్టి మరణమునందు ఆయన కార్చిన రక్తమును సమీపించుచున్నాము. ఆ రక్తము లేకుండా మనము రక్షింపబడలేము. ఇందులో మనము గమనించవలసిన విషయం ఏమిటంటే విశ్వసించకుండా, మారుమనస్సు పొందకుండా పొందిన

బాప్తిస్మాన్ని దేవుడు అంగీకరించడు (అ.కా. 2:38,మార్కు 16:16). ఒకడు ఒకసారి క్రీస్తులోనికి వచ్చిన తరువాత అతడు చేసిన పాపములను క్షమించమని అతడు క్రైస్తవుడుగా దేవుని ప్రార్థించగలడు. దేవుని పిల్లలు పాపమునకు దూరముగా వుండుటకు ఎంతైనా కృషి చేయవలసిన అవసరం వుంది. కానీ, "ఎవడైననూ పాపముచేసినయెడల నీతిమంతుడైన యేసుక్రీస్తు అను ఉత్తరవాది తండ్రి యొద్ద మనకున్నాడు. ఆయనే మన పాపములకు శాంతికరమై యున్నాడు మన పాపములకు మాత్రమే కాదు, సర్వలోకమునకునూ శాంతికరమై యున్నాడు. దేవుని చిత్తానుసారముగా జీవించుటకు ప్రయత్నించు తన పిల్లల మనవిని ఆయన తప్పక వింటాడు.

## గమనిక

క్రీస్తు సంఘములు సమర్పించుచున్న
సత్యవాణి T.V కార్యక్రమములను
దిగువ సమయాల్లో తప్పక చూడండి
ప్రతి సోమవారం ఉదయం 6.30 గంటలకు శుభవార్త ఛానల్‌లో
ప్రతి బుధవారం ఉదయం 6:30 గంటలకు విస్సా ఛానల్‌లో
ప్రతి శనివారం ఉదయం 6:30 గంటలకు T.V.- 5 ఛానల్‌లో

# దేవుడు - సాతాను

దేవుడు ఆత్మపూర్ణులైన లేఖకుల ద్వారా బయలు పరచిన వర్తమానము బైబిలు (2 తిమో 3:16-17). అది మన సృష్టికర్తయైన దేవుని గూర్చి మనకు బోధించుచున్నది. ఆయన తరతరముల నుండి ఉన్నావాడు (కీర్తన 90:1-2). "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" అని అది చెప్పుచున్నది (ఆది.కా. 1:1). దేవుడు మనలను తన ఆత్మీయ, నైతిక స్వరూపమును బట్టి సృజించెనని అది చెప్పుచున్నది (ఆది.కా. 1:26;2:7-24). దేవుడు ఇప్పుడు ఎల్లప్పుడు మన మంచినే కోరువాడు. అయితే దేవునికి మానవునికి విరోధియైన అపవాది మన నాశనాన్ని ఇప్పుడు ఎల్లప్పుడు కోరును.

"నేనెవనిని ?" అనే ప్రశ్న ప్రతి మానవుడు వేసుకొంటాడు. దేవుని ప్రకృతి సంతోనోత్పత్తి సూత్రము ననుసరించి మనలో ప్రతివాడు శరీరమును కలిగియున్నాడు. ప్రతి మానవునిలోను ఆత్మలకు తండ్రియైన జీవాత్మ యున్నది (హెబ్రీ 12:9; జెకర్యా 12:1). మరణం సంభవింపగా ఆత్మ దాన్ని దయచేసిన దేవుని న్యాయ సింహాసనము యెదుట నిలబడవలసినదే, అక్కడ నుండి తన నిత్య గృహానికి పోవలసినదే (హెబ్రీ 9:27; 2 కొరి 5:10; అపో.కా. 17:30-31; రోమా 14:10-12; ప్రక 20:11-15; యోహాను 5:28-29).

మొదట్లో సాతానుడు పరలోకములో యుండెను గాని కొంత మంది దూతలతో దేవునిపై తిరుగుబాటు చేసెను. సాతాను అతని దూతలును పడద్రోయబడిరి (2పేతురు 2:4; లూకా 10:18).దేవుడు భూమిని అందముగా సృజించెను. మానవుని ఆనందాన్ని కాంక్షించెను. సాతానుడు పాపమును ప్రవేశింప జేసెను. పాపము మరణాన్ని బాధలను కలుగ జేసెను (ఆది.కా. 3:15-19). భూమి నిండా శ్రమలను దు:ఖాన్ని కలుగజేసి మన నిత్యనాశనాన్ని అతడు కోరుచున్నాడు

## ఏదెనులో సాతానుని పోరాటము

దేవుడు పరిపూర్ణుడు, పరిశుద్ధుడు. ఆయన నిస్వార్థ ప్రేమతో నిండి యున్నవాడు. ప్రతి యుగములోను దేవుడు ప్రజలను యేమి కోరినా అది వారి మేలు కొరికే కోరెను.

ఏదెను వనము నుండి నేటి వరకు సాతానుడు ప్రజలు దేవునికి అవిధేయులయ్యే లాగున శోధించెను.

పాపము లోకములో ప్రవేశించెను. మానవుడు జీవ వృక్షము నుండి వేరు చేయబడెను. మానవజాతి యంతటికి మరణము సంక్రమించెను. నాటి నుండి నేటి వరకు భూలోక మందు సుఖ దు:ఖములు కష్ట సుఖములు వ్యాధి బాధలు మిళితమై యున్నవి.

ఆదాము సంతతి యంతటిమీద దేవుడు మరణాన్ని విధించెను. అటు తరువాత యేసు క్రీస్తు ద్వారా నిత్యజీవము కొరకైన తన సంకల్పాన్ని బయలుపరచెను. ఆదాము హవ్వలను శోధించుటకు గాను సాతానుడు సర్పరూపమున కనబడెను. అతడు గొప్ప కీడును కలుగజేసెను. గాని సాతాను యొక్క తలను చితుగగొట్టు సంతానము వాగ్దానము చేయబడెను. ఆసంతానము స్త్రీ సంతానము చెప్పబడెను. యిదే సత్యం యెషయా 7:14లో ఈలాగు చెప్పబడెను: "ఇదిగో కన్యక గర్భవతియై యొక కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరుపెట్టును". ఇమ్మాను యేలనగా దేవుడు మనకు తోడని యర్థము. యేసుప్రభువు వచ్చినప్పుడు వందలాది సంవత్సరముల క్రితము చెప్పబడిన అనేక ప్రవచనములు నెరవేరెను (యెషయా 9:6; 53:5-12; మీకా 5:2; మత్త1:20-23; లూకా 1:27-35).

**దేవుడు పాపమును ద్వేషించును, విచారించును**

క్రీస్తు జన్మించక ముందు నలువది శతాబ్దములు గతించి పోవునట్లు దేవుడు సంకల్పించెను. పాపమును దేవుడు సంహించడని కూడ వారు చూడగల్గిరి. నైతికంగాను, ఆత్మీయంముగాను మానవులేమి చేయాలని దేవుడు కోరెనో దానికి భిన్నముగా మానవులు చేయునట్లు సాతాను వారిని శోధించెను.

ప్రేమ, సంతోషముతో నిండిన లోకమునకు బదులు దానిలోనికి ద్వేషము అసూయ, పగ, నరహత్యలు ప్రవేశించెను. వైవాహికానందము ననుభవించుటకు బదులు మానవులు జారత్వముకు , స్వలింగసంపర్కముకు నడిపించబడిరి. దేవుని నారాధించుటకు బదులు కొందరు విగ్రహారాధనకు పూనుకొనిరి. మరికొందరు దేవునినే ఆరాధించిరి గాని, ఆయన కోరినట్లు ఆరాధించరైరి.

మొదటి వెయ్యేండ్ల కాలములో మానవులు దీర్ఘకాలము జీవించిరి. గాని పాపము భూమిపై వ్యాప్తి జెందెను. దేవుడు మానవుని చేసినందున సంతాపము నొందెను (ఆది.కా. 6:5-14). నీటి ద్వారా నాటిలోకమును

దేవుడు నాశనం చేసెను. నోవహు ద్వారా నిర్మించబడిన ఓడలో నున్నవారు తప్ప అందరు నాశనమైరి. "భక్తిహీనుల తీర్పును నాశనదినము కొరకు ఇప్పుడున్న ఆకాశమును భూమియు భద్రముచేయబడి యున్నవని" పేతురు చెప్పెను (2 పేతురు 3:7-10).

దేవుడు ప్రేమయై యున్నాడు. ఆయన యదార్థవంతుడు కూడ. ఏదైనా శాసనం ఇయ్యబడినప్పుడు అదిఉల్లంఘించబడితే శిక్ష తథ్యమని న్యాయం కోరుకొంటున్నది. దేవుడు మానవులను ప్రేమించి క్రీస్తు మరణం ద్వారా మన పాపముల అపరాధము చెల్లించబడునట్లు సంకల్పించెను! శతాబ్దములు గడిచిపోయెను. ఆ సంకల్పము నెరవేరెను.

**నిర్ణీత కాలములో క్రీస్తు పరలోకమును వీడి మన కొరకు మరణించుటకై భువియందవతరించెను**

క్రీస్తును ఈ లోకమునకు పంపవలెనన్న దేవుని సంకల్పమును శతాబ్దముల తరబడి సాతానుడు అడ్డుకొనుచు వచ్చెను. అబ్రాహాము, ఇస్సాకు, యాకోబుల సంతతి నుండి క్రీస్తు జన్మించునని దేవుడు ముందు గనే తెలియజేసెను (ఆది.కా. 12:1-3; 18:18; 22:18). యాకోబు పేరు ఇశ్రాయేలుగా మార్చబడెను. అనేక మంది ఇశ్రాయేలీయులు శతాబ్దముల తరబడి మరణించునట్లు సాతానుడు ప్రయత్నించెను (నిర్గమ 1:15-22); ఎస్తేరు 3:1-13). 'రాజబీజము' నాశనము చేయాలనే సాతాను సంకల్పము నాశనము గావించబడెను. దేవుని ప్రవక్తల ద్వారా ప్రపచింపబడిన క్రీస్తు జన్మించవలసిన కాలము, స్థలము, వంశమును నాశనము గావించుటకు సాతానుడు చేసిన ప్రయత్నములన్నియు విచ్ఛిన్నమాయెను.

క్రీస్తు పరలోకమును వీడి భూలోకములో ప్రవేశించుట ఎంతగొప్పదంటే, "దేవుని దూతలందరు ఆయనకు నమస్కారము చేయవలెనని" దేవుడా జ్ఞాపించెను (హెబ్రీ 1:8). కన్యయైన మరియ గర్భము ధరించి ఒక కుమారుని కనును అనువర్తమానమును గబ్రియేలు దూత ద్వారా దేవుడామెకు తెలియజేసెను (లూకా 1:26-35). ఈ వాస్తవములను దేవుని దూత యోసేపుకు కూడా తెలియజేసి, "ఆయన తన ప్రజలను వారి పాపము నుండి రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను" (మత్త 1:21-25). క్రీస్తు జన్మించినప్పుడు గొర్రెల కాపరులతో దూత, "ప్రజలందరికి, కలుగబోవు మహాసంతోషకరమైన సువర్తమానము నేను

మీకు తెలియజేయుచున్నాను. దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడని" చెప్పెను. (లూకా 2:10). దూతల సమూహము దేవునికి మహిమ కలుగునని స్తుతించిరి. మానవ చరిత్ర అంతటిలోను మానవుల మేలుకు, నాగరికతకు దోహదము చేసిన మరొక వ్యక్తి కానరాడు! ఆయన జననము క్రీస్తు పూర్వమని క్రీస్తు శకమని చరిత్రను విభజించింది.

**యేసు క్రీస్తు దేవుని కుమారుడు**

ఈ పుడమిపై చలించిన వారందరి కంటే యేసు క్రీస్తు గొప్పవాడు. ఆయన దేవుని కుమారుడు. ఆయన నిత్యత్వము నుండి తండ్రి యొద్ద యున్నవాడు. యోహా 1:1-3లో ఆయన వాక్యమైన దేవుడని పిలువబడెను. దేవుని యొక్క ప్రేమను, రక్షణను మనకు తెలియజేసిన నిత్యుడాయన. "ఆదియందు వాక్యముండెను. వాక్యము దేవుని యొద్ద ఉండెను". 1 తిమో 3:16 లో ఆయన శరీరుడుగా ప్రత్యక్షమాయెనని చెప్పబడినది. ఆయన దేవుడు మానవుడు కూడా. ఆయన సంపూర్ణముగా దేవుని ఆకారములో యుంటే చనిపోలేదు. ఆయన మన పాప బలియాగముగా అర్పించబడు నిమిత్తము మానవాకారము ధరించెను.

"ఈయన నా ప్రియ కుమారుడు; ఈయన యందు నేనానందించుచున్నానని" దేవుడు పరలోకము నుండి పలికెను (మత్త 3:16-17;17:5). బాప్తిస్మమిచ్చు యోహాను యేసును చూచినప్పుడు "లోకపాపములను తీసికొనిపోవు గొర్రెపిల్ల ఈయనే" యని ప్రకటించెను (యోహా 1:29). శతాబ్దముల తరబడి బలిగా అర్పించబడుచున్న గొర్రెపిల్లలన్నియు క్రీస్తుయేసును సూచించు ఛాయలు మాత్రమే. ఆయన పాపమునకు దేవుని పరిపూర్ణ బలి.

యేసు నిజముగా దేవుని కుమారుడైన క్రీస్తని అనేక సంగతులు నిరూపించెను. దూతలు ఆయన జననమును ప్రకటించిరి. దేవుడాయనను [illegible] అంగీకరిస్తు మాటలాడెను. ప్రవక్తలు చెప్పినట్లు అన్నీ ఆయన చేసెను. ఆయన నిజంగా అద్భుతములు చేసెను. కుష్టురోగులను, కుంటివారిని, గ్రుడ్డివారిని ఆయన తక్షణమే బాగుచేసెను (మత్త 8:3;15:30-31). ఆయన చనిపోయిన వారిని కూడ లేవదీసెను (యోహాను 11:32-44; లూకా 7:12-15).

(సశేషము)

- చార్ల్స్ స్కాట్

# స్త్రీ యొక్క విలువ

"దేవుడైన యెహోవా ప్రతి భూజంతువును ప్రతి ఆకాశ పక్షిని నేలనుండి నిర్మించి ఆదామువాటికి ఏపేరుపెట్టునో చూచుటకు అతని యొద్దకు వాటిని రప్పించెను. జీవముగల ప్రతిదానికి ఆదాము ఏ పేరుపెట్టెనో ఆపేరు దానికి కలిగెను. అప్పుడు ఆదాము సమస్త పశువులకును ఆకాశపక్షులకును సమస్త భూజంతువులకును పేరులు పెట్టెను.అయినను ఆదాముకు సాటియైన సహాయము అతనికి దొరుకకపోయెను" (ఆది 2:19-20).

మరియు దేవుడైన యెహోవా-నరుడు ఒంటరిగా నుండుట మంచిదికాదు; వానికి సాటియైన సహాయమును వానికొరకు చేయుదునను కొనెను (ఆది 2:18).

"అప్పుడు దేవుడైన యెహోవా ఆదామునకు గాఢ నిద్రకలుగజేసి అతడు నిద్రించినప్పుడు అతని ప్రక్కటెముకలలో ఒకదానిని తీసి ఆచోటును మాంసముతో పూడ్చివేసెను. తరువాత దేవుడైన యెహోవా తాను ఆదాము నుండి తీసిన ప్రక్కటెముకను స్త్రీనిగా నిర్మించి ఆమెను ఆమునకు సమర్పించెను. ఆదాము ఇట్ల నెను- నాయెముకలలో ఒక యెముక నా మాంసములో మాంసము. ఇది నరునిలోనుండి తీయబడెను గనుక నారి యనబడును" (ఆది 2:21-23).

"ఆదాము తన భార్యకు హవ్వ అని పేరు పెట్టెను; ఏలయనగా ఆమె. జీవముగల ప్రతివానికి తల్లి" (ఆది 3:20).

మనము శతాబ్దముల తరబడి వెనుకకు తిరిగి మొదటి దంపతులను ఒకసారి ఆలోచించ గలమా? వారి సంబంధమెట్లున్నది? ఆదాము యొక్క అవసరములను తీర్చు నిమిత్తము స్త్రీ ఒక సేవకురాలు మాత్రమేనా? కొన్ని జనాంగములలో స్త్రీ యొక్క పాత్ర అట్లే యున్నది. అయితే దేవుడు దానిని అట్లు ఉద్దేశించెనా?

దేవుడు చేసిన సృష్టి అంతటిలో జీవముగల దానిలో నుండి ఏదైనా తీసికొని మరొక దాని సృష్టి జరిగించలేదు. గాని హవ్వమాత్రం సాటిలేనిది. మానవుని సృజించేటప్పుడు దేవుడు "మన స్వరూపమందు మనపోలిక చొప్పున నరులను చేయుదము" అని తలంచెను (ఆది 1:26). గనుక ఆదాము నేలమంటితో చేయబడెను గాని దేవుని స్వరూపమందు చేయబడెను. మానవుడు జీవించు ఆత్మయగునట్లు దేవుడతని నాసికారంధ్రములలో తన జీవపు ఊపిరిని ఊదెను.

గాని స్త్రీ అయితే మానవునిప్రక్కటెముక నుండి చేయబడెను. అందువలన సృష్టియంతటిలోను ఆమె సాటిలేనిది: జీవించు ఆత్మగా దేవుని స్వరూపమందు చేయబడింది,అయినను ఆదాముతో ఏకశరీరము గలది.

హవ్వయొక్క పాత్రయేమిటి? ఆమె పురుషునితో సాటియైనదని దేవుడు పలికెను. ఆమె ఆదాము యొక్క సంపూర్ణతయై యుండెను. భౌతికంగా సంతానోత్పత్తి కొరకు సగం పురుషునిలోను సగం స్త్రీలోను దేవుడు ఎట్లు ఉంచెనో, అట్లే స్త్రీ పురుషులిద్దరు అన్ని విషయములలోను ఒండొరుల సంపూర్ణతయై యున్నారు. స్త్రీ యొక్క మృదుత్వము, గృహనిర్వాహక లక్షణములు పురుషుని బలముతోను, సంపాదన లక్షణములతోను చక్కగా మిళితమవుచున్నవి. పురు... ...జములో సంఘీభావము కొరకు పాటుపడ్డాడు; స్త్రీ

బలమైన కుటుంబ బంధములను పెంపొరు చేస్తాది. భావపూరితమైన కుటుంబాలు సమాజంలో ఏర్పడతాయి. ఆత్మీయ విషయాల్లో ఆరాధనలో పురుషుడు నాయకత్వం వహిస్తాడు స్త్రీ గృహంలో తన బిడ్డలకు దేవుని గూర్చి భక్తి మర్యదలను గూర్చి దినదినం నేర్పుతాది.

స్త్రీ పాత్రను వర్ణించుచు బైబిలు ఆమెను సహాయకురాలు అని పిలిచింది. మానవుని సంపూర్ణునిగా చేయ శక్తిగలది గనుక, తనకు సాధ్యమైనంత మట్టుకు ఆమె పురుషునితో భాగస్వామి కావలెనని దేవుడు ఉద్దేశించెను. ఈ లక్షణములను స్త్రీలు నేడు కూడ అలవర్చుకొంటే అనేక కుటుంబ సమస్యలు తలెత్తవు. మన గృహాలు దేవుడుద్దేశించినట్లు శాంతి స్థూపములై యుంటాయి.

అదే సమయమందుతాను దేవునితో ప్రత్యక్ష సంబంధముగలదై స్వతంత్ర అత్మయైయున్నట్లు హవ్వ కూడ గ్రహించు కొన్నది. ఆమె కయీనను కనినప్పుడు, "యెహోవా దయ వలన నేనొక మనుష్యుని సంపాదించు కొన్నాననెను" (ఆది 4:1). అమాటలో అన్నికాలము లందుండు స్త్రీలందరికీ ఒకమాదిరి యున్నది. దేవుడే తన కొకబహుమానము (కుమారుని) యిచ్చెనని, దానిని తాను సంపాదించుకొనెనని ఆమె పలికింది. ఇచ్చేవానిలోను పుచ్చుకొనే వానిలోను ఒక గుర్తింపు వున్నది. దేవునితో తన సంబంధమును, ఆమెవిలువను హవ్వ గుర్తించింది. సరిగదా గృహనిర్మాణములోను, గృహములోను ఆమె పాత్రను గుర్తించింది. మన ఆది తల్లి నుండి నేటి స్త్రీలు నేర్చుకొని ఆమె మాదిరిననుసరించుట యుక్తము.

– బెట్టీ బర్టన్ ఛోట్

RNI Regd. No. 6997/98
Postal Regd. No. AP/KD-02/2009-2011

To

From:

**SATYA VAKKU**

**P.O. Box 80, Kakinada - 533 001**

Edited & Published by Joshua Goolam Printed by him at Satya Vani Publication, Sambhamurthy St, Kakinada - 533 004